## ప్రాజెక్టుల పేరుతో
# పింక్ వ్యవస్థ బలోపేతం



కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు
కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి

ములుగు, యదార్థవాది విలేఖరి, జూన్ 11: గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

2వ పేజీలో...



కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా
తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను
తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

## తెలంగాణకు ప్రథమ శత్రువు
# కెసిఆర్ కుటుంబమే

న్యూఢిల్లీ, యదార్థవాది విలేఖరి, జూన్11: తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు.

2వ పేజీలో...

నేటినుంచి తల్లికి వందనం అమలుకు శ్రీకారం
67 లక్షల మందికి తల్లికి వందనం కింద నగదు జమ
సిఎం చంద్రబాబు ఆదేశం

## సూపర్ సిక్స్
# హామీల్లో మరో పథకం



2వ పేజీలో...

అమరావతి, యదార్థవాది విలేఖరి, జూన్11: తల్లులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తల్లికి వందనం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా గురువారం తల్లులకు కానుకగా తల్లికి వందనం నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. జూన్ 12న తల్లికి వందనం నిధులు విడుదల కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం కింద వారివారి ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేయనుంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది.

## కేబినెట్ నిర్ణయం మేరకే
# కాళేశ్వరం



2వ పేజీలో...

వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు.

హైదరాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్11: క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది.

## తెలంగాణ
## దాహోన్ని తీర్చిన
# దార్శనికుడు



3వ పేజీలో...

ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
తెలంగాణ సాధించిన నేతగా..సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు
చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేడు
మీడియాతో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో
# రైతుల ఆత్మహత్యలు

గిట్టుబాటు ధరలు లేక రైతన్నల ఆందోళన
మా హయాంలో రైతులకు స్వర్ణయుగం
రైతన్నలకు రైతుభరోసా ఇచ్చి ఆదుకున్నాం
పొదిలిలో పొగాకు రైతలను పరామర్శించిన జగన్
కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఆగ్రహం



3వ పేజీలో...

ఒంగోలు, యదార్థవాది విలేఖరి, జూన్11: రాష్ట్రంలో ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేక రైతులను ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.. కొండపి, పర్చూరులో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం.. ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వైఎస్ జగన్ మండిపడ్డారు.





కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. అనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. అనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ అమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ అరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ అమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ అమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ అమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా అదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ అమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్దిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా అయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. అయన వెంట హరీశ్‌రావు ఉన్నారు. విచారణ అనంతరం నేరుగా అస్పత్రికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు. కాలు జారి కిందపడటంతో గాయపడి సోమాజీగూడ యశోద అసుపత్రిలో పల్లా చికిత్స పొందుతున్నారు. భారాస నేతలతో కలిసి యశోద అసుపత్రికి వెళ్లిన కేసీఆర్.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. కేసీఆర్‌తో పాటు- మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పలువురు భారాస నేతలు పల్లాను పరామర్శించిన వారిలో ఉన్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత కేసీఆర్ నేరుగా యశోదా అస్పత్రికి బయలుదేరి వెళ్లారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేసీఆర్ పరామర్శించారు. కేసీఆర్ కాళేశ్వరం విచారణ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేటలోని ఫాంహౌస్‌కు వెళ్లారు. అయితే అక్కడ ప్రమాదవశాత్తు ఎమ్మెల్యే జారి పడ్డారు. ఈ క్రమంలో అయన తుంటి ఎముకలో గాయమైంది. వెంటనే అయనను హుటాహుటిన అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని యశోదా అస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అస్పత్రిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి చికిత్స పొందుతున్నారు.

మొదటిపేజీ తరువాయి...

ములుగులో అయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ అధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు అధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు అధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ అధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

మొదటిపేజీ తరువాయి...



కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల్లో మరో పథకం

మొదటిపేజీ తరువాయి...



తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ప్రభుత్వం చెల్లించనుంది. ఈ మేరకు 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించనుంది. తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను కూటమి ప్రభుత్వం జమ చేయనుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం నిధులు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం అర్ధరాత్రి నుంచే నిధులు విడుదల కానున్నాయి. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకూ తల్లికి వందనం పథకం అమలు కానుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా తల్లులకు కానుకగా తల్లికి వందనం ఇవ్వనుంది ప్రభుత్వం.. ఈ మేరకు సీఎం చంద్రబాబు.. తల్లికి వందనంపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు వారి ఖాతాల్లో జమ చేయనుంది. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారు.. విధి విధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం.. కాగా, సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు తల్లికి వందనం అమలుపై నిర్ణయం తీసుకుంది..

## జగన్ పర్యటనపై మహిళల నిరసన

### మహిళలపై చెప్పులు ,రాళ్లు విసిరిన వైకాపా కార్యకర్తలు






ఒంగోలు, యదార్థవాది విలేఖరి, జూన్11: ప్రకాశం జిల్లా పొదిలిలో మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా మహిళలు నిరసనకు దిగారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జగన్ కార్యక్రమాన్ని అడ్డుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కొంతమంది మహిళలతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వైకాపా కార్యకర్తలను చెదరగొట్టారు. పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించేందుకు జగన్ వస్తుండటంతో రథం రోడ్డులోని పీఎస్ఆర్ కాలనీ సమీపంలో నల్లబెలూన్లు, ప్లకార్డులతో మహిళలు ఆందోళన చేపట్టారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్‌లో, వైకాపా నేతలు చేసిన అసభ్య వ్యాఖ్యలను జగన్ ఖండించక పోవడంపై వారు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణ చెప్పాకే అయన పొదిలిలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. 'షేమ్.. షేమ్ జగన్', 'భారతిరెడ్డి మౌనం వీడాలి' తదితర నినాదాలు చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లదాడి చేశారు.

## దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

### పొదిలి ఘటనపై మంత్రి లోకేశ్ హెచ్చరిక

అమరావతి, యదార్థవాది విలేఖరి, జూన్11: మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నారా లోకేష్ తీవ్ర అగ్రహం వ్యచేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలు, డ్యూటీలో ఉన్న పోలీసులపై వైసీపీ సైకోలు దాడి చేయడాన్ని అయన తీవ్రంగా ఖండించారు. మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. జగన్ మోహన్ రెడ్డి మొన్న తెనాలి గంజాయి బ్యాచ్ రౌడీషీటర్లకు ఓదార్పు యాత్ర చేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.ఇప్పుడేమో తల్లిలా గౌరవించాల్సిన మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారికి మద్దతుగా నిలుస్తున్నారంటూ మంత్రి లోకేష్ దుయ్యబట్టారు. జగన్ తన తల్లిని, చెల్లిని మెడపట్టి బయటకు గెంటేశారని, అలాగే వారిని కోర్టుకు ఈడ్చారని ఫైర్ అయ్యారు. సొంత చెల్లి పుట్టుకపై దుష్ప్రచారం చేయించిన మీరు మహిళలను గౌరవిస్తారని ఆశించడం అత్యాశలేనని లోకేష్ విమర్శించారు. మహిళలపై వైసీపీ నేతలు మాట్లాడుతున్న మాటలకు, పొదిలిలో మహిళలపై చేసిన దాడికి జగన్‌రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి నారా లోకేష్ డిమాండ్ చేశారు.



## కారును ఢీకొన్న బస్సు

### ముగ్గురు వ్యక్తుల మృతి

రంగారెడ్డి, యదార్థవాది విలేఖరి, జూన్11: రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నాగార్జునసాగర్ రహదారిపై కారును బస్సు ఢీకొట్టిన ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను మహబూబ్‌నగర్‌కు చెందిన సాయితేజ, పవన్, రాఘవేంద్రగా గుర్తించారు. వీరంతా ఉద్యోగాలు చేస్తూ హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. మంగళవారం ఏడుగురు స్నేహితులు నాగార్జునసాగర్ పరిధిలోని వైజాగ్ కాలనీకి విహారానికి వెళ్లారు. అర్ధరాత్రి తిరుగు ప్రయాణంలో మాల్ వద్ద వీరి కారును బస్సు ఢీకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పద్దాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తమ ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు అన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో అర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే అమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను అధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, అచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల అధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో అంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను అధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్ధితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. అరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి అరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు అందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది.





ప్రకాశం జిల్లాలోని పొదిలిలోని పొగాకు బోర్డు దగ్గరకు వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. పొగాకు రైతులను పరామర్శించి వారితో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. రైతులను అడిగి పొగాకు కొనుగోలు రేట్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ.. ఇక, వరి, మిర్చి, పొగా పంట చూసినా గిట్టుబాటు ధర లేదు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు- ధరలు ఇచ్చాం.. పంట వేసే సమయంలోనే రైతన్నలకు రైతు భరోసా అందించాం అని సూచించారు. గత ఏడాది రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము అగిపోయింది.. మోడీ ఇచ్చే అరు వేలు కాక.. మరో 20 వేలు ఇస్తామని చెప్పారు.. జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టు-బడి సాయం అందలేదని ఆరోపించారు. ఇక, మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళం..అర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించాం.. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని జగన్ అరోపణలు చేశారు. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతీ రైతుకు ఎకరాకు అదనంగా 10 వేలు ఇచ్చే వాళ్ళం.. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేసి రైతులను అదుకున్నాం.. కేంద్రం ప్రకటించిన పంట్కే కాకుండా పలు పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించాం.. ఏ పంటకైన గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంటే ప్రభుత్వం పట్టించుకుని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది.. పొగాకు పంటకు గత ఏడాది కేజీ 360 రూపాయలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం.. కానీ, ప్రస్తుత ప్రభుత్వం పొగా రైతులను పట్టించుకుందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా అర్బీకేలు నిలిచాయి. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం. మార్కెట్‌లో పోటీ- పెరిగి రైతుకు గిట్టు-బాటు- ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా.. రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంట-కై-నా గిట్టు-బాటు- ధర లేకుంటే అర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్టపోనివ్వలేదని జగన్ అన్నారు. కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్ సబ్సీడీని గాలికొదిలేశారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారు. 2023-24లో కేజీ పొగాకు రూ.366కి అమ్ముడుపోయేది. ఇప్పుడు రూ.240 కూడా అమ్ముడుపోవడం లేదు. క్వింటా పొగాకు రూ.24 వేలు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడు. 220 మిలియన్ టన్నులు ప్రొక్యూర్ చేయాల్సి ఉంటే.. కేవలం 40 మిలియన్ టన్నులే ప్రొక్యూర్ చేశారు. హైగ్రేడ్ పొగాకుకు కూడా ఈరోజు గిట్టు-బాటు- ధర దక్కడం లేదు. పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు రూ.80వేలు నష్టపోతున్నాడు. చంద్రబాబు సీఎం కావడం రైతులకు శాపం. మా హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాం. మార్క్‌ఫెడ్ రావడంతో మార్కెట్‌లో పోటీ- పెరిగింది. మీరెందుకు అ పని చేయలేదు?. అసలు ప్రభుత్వం ఎందుకు మార్క్‌ఫెడ్ వేలంలో పాల్గొనలేదు. బాబు, దళారుల మధ్య సంబంధాలతో రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయం దండగ అనే రీతిలో చంద్రబాబు పాలన కొనసాగుతోంది. పొగాకు వేసుకోమని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం అదుకోవాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం జగన్ హెచ్చరికలు జారీ చేశారు. జగన్ వెంట చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,వైవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్ 11: కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ అర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల అకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన అలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, అయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. అరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో



తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం అయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు అడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక అనందం వస్తుంది కానీ.. అయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. అయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో అపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

# కూటమి సర్కార్ ఏడాది పాలన

అమరావతి,యదార్థవాది విలేఖరి, జూన్11: అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సర్కార్ ఏర్పాటై నేటికి ఏడాది పూర్తి అవుతుంది. స్వపరిపాలన - స్వర్ణాంధ్ర ప్రదేశ్ పేరుతో అమరావతిలో రాష్ట్ర స్థాయి సభ ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. అమరావతిలో నేటి సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాలు చేయనున్నారు. మరోవైపు, సభ జరిగే ప్రాంతంలో రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం పూర్తిగా తడిసి పోయింది. దీంతో వేదిక మార్చాలా.. సచివాలయం వెనక ప్రాంతంలోనే సభా ఏర్పాట్లు- చేయ్యాలా అనే అలోచనలో అధికారులు ఉన్నారు.ఏపీ సచివాలయం వెనక సభ ఏర్పాట్లు- చేస్తున్నారు అధికారులు.. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరుకానున్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని రాష్ట్ర సర్కార్ అదేశాలు జారీ చేసింది.

# గాయని మంగ్లీపై కేసు నమోదు

రంగారెడ్డి, యదార్థవాది విలేఖరి, జూన్11: సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు.



జమ్మికుంట, యదార్థవాది విలేఖరి, జూన్ 11: తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీఠం వేస్తున్నాం అని చెప్పున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడానికి తప్ప బీసీలకు మాత్రం ఎటువంటి న్యాయం చేయడం లేదని దానికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో కురుమ గొల్లలకు మంత్రి పదవి కేటాయించకపోవడమే కారణమని తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి రెండవ బీసీ సామాజిక వర్గం కురుమ గోల్ల కులం అలాంటి కులానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వంనికి సిగ్గుచేటు అని ఒక ప్రకటనలో జమ్మికుంట కురుమ గొల్ల గొర్రెల పెంపకం దారుల సహకార సంగం సెక్రెటరీ కొమ్ము నరేష్, తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నాడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ బిఆర్ఎస్, పార్టీ రాష్ట్ర సమితి కెసిఆర్ అధికారంలో ఉన్న రోజున కురుమలకు గొల్లలకు మంత్రి పదవి ఇచ్చి గొర్లను యూనిట్లు కేటాయించి ఒక నూతన ఉరవడికి శ్రీకారం చుట్టిందని అలాంటి కుర్మలకు విడుతల వారీగా రావాల్సిన గొర్ల యూనిట్ల స్కీముని ఇవ్వకపోవడమే కాకుండా ఈరోజు మంత్రి పదవి కేటాయించకపోవడం కూడా కురుమలపై గొల్లలపై ఈ ప్రభుత్వానికి కక్షపూరితమైనటువంటి చర్య అని చెప్పవచ్చు అన్నారు కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు వెంటనే మంత్రివర్గ విస్తరణలోకి తీసుకొని ఒక మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు .లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కురుమ గొల్ల, బిడ్డలు ఏకమై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో కురుమ గొల్ల బిడ్డల కులం ద్వారా నిరసన కార్యక్రమాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జింకిరి రమేష్,తనుగుల రాకేష్, నీలం సిద్దు, లు పాల్గొన్నారు..

తీరుపై ప్రపంచవ్యాప్తంగా యువతలో అగ్రహం పెల్లుబికుతోంది. పసిబిడ్డలు, మహిళలనుసైతం శత్రువులుగా చూస్తూ%ొ% సహాయ కేంద్రాల వద్దకు ఆహారం కోసం వచ్చిన వారిని సైతం చంపుతున్న ఇజ్రాయిల్ దుర్మార్గం యువతను కదిలించివేస్తోంది. ప్రముఖ పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్‌బర్గ్, పాలస్తీనా సంతతికి చెందిన యూరోపియన్ పార్లమెంట్‌లో ఫ్రెంచి సభ్యురాలు రిమా హసన్‌తోపాటు 12 మంది యువ కార్యకర్తల బృందం ఈ నెల 1న సిసిలీ నుంచి బ్రిటీష్ నౌక మాడ్‌లీన్‌లో గాజాకు బయల్దేరింది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ఆ స్థాయికి మించి 55 వేల మందికిపైగా అమాయకులను, అందులోనూ అత్యధికంగా మహిళలు, చిన్నారులను ఇజ్రాయిల్ పొట్టనపెట్టుకుంది. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థి కేంద్రాలతోసహా కీలకమైన మౌలిక వసతులన్నింటినీ నాశనం చేసింది. 20 లక్షలకుపైగా నివాసాలను భస్మీపటలం చేయడంతోపాటు డేరాల కింద తలదాచుకుంటున్న వారిని మాటిమాటికీ ఖాళీ చేయిస్తోంది. గాజాలోకి ఆహారం, ఇతర నిత్యావసరాలు తీసుకొచ్చే మానవతా సాయాన్ని సైతం అడ్డుకుంటోంది. పాలస్తీనా జాతి నిర్మూలన చేయాలన్న లక్ష్యంతో మానవతా విపత్తులోకి నెట్టిన ఇజ్రాయిల్ దుర్మార్గం మత, జాతి ఉన్మాదులకు మానవత్వం ఉండదనడానికి మరో రుజువు. ఈ ఘాతుకాలన్నీ అంతర్జాతీయంగా చర్చనీయాంశం చేయాలని, ఇజ్రాయిల్ సముద్ర దిగ్బంధనాన్ని ఛేదించి పిల్లల కోసం పాలు, ఆహార పదార్థాలు, అత్యవసర వైద్య పరికరాలు, ఇతర జీవనావసరాలను అందజేసేందుకు ఫ్రీడమ్ ఫ్లోటిల్లా అధ్వర్యాన బ్రిటీష్ నౌక మాడ్‌లీన్ బయల్దేరింది. గాజాకు 200 కిలోమీటర్ల దూరంలో అంతర్జాతీయ జలాల్లోనే ఈ నౌకను ఇజ్రాయిల్ నిర్బంధించడం, సహాయం అందకుండా చేయడం అమానుషం. నిర్బంధంలోకి తీసుకున్న గ్రెటా థన్‌బెర్గ్‌తో సహా నలుగురిని స్వదేశాలకు పంపివేసింది. ఇజ్రాయిల్ నిర్బంధంలోనే ఉన్న మిగిలిన వారు స్వదేశాలకు వెళ్లడానికి నిరాకరించి, అందోళన చేస్తున్నారు. తనను, తన సహచరులను అంతర్జాతీయ జలాల్లో కిడ్నాప్ చేశారన్న గ్రెటా ఇజ్రాయిల్ అధికారులు తమ పట్ల వ్యవహరించిన అమానవీయమైన తీరు పాలస్తీనియన్ల వేదనతో



పోలిస్తే లెక్కలోకి రాదన్నారు. దిగ్బంధనాన్ని ఛేదించడం దేశాల చట్టపరమైన బాధ్యత, మనందరి నైతిక బాధ్యత అన్న ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత ఫ్రాన్సెసా అల్బనీస్ మాటలను లెక్కచేయని ఇజ్రాయిల్, అమెరికాల తీరు దుర్మార్గం. ఈ ప్రతిఘటన ద్వారా ఇజ్రాయిల్ నరమేధాన్ని మరోసారి అంతర్జాతీయ సమాజం ముందుంచిన గ్రెటా థన్‌బర్గ్ బృందం కృషి అభినందనీయం. ఇంతటి రాక్షసకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు నేటికీ అమెరికా వంత పాడుతూనే ఉంది. గ్రెటాకు కాస్త కోపం ఎక్కువనుకుంటా, ముందుగా ఆమె కోపాన్ని తగ్గించుకునే క్లాసులకు వెళ్లాలంటూ ట్రంప్ ఉచిత సలహా ఇచ్చారు. ఎముకలు క్రుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి! నెత్తురు మండే శక్తులు నిండే సైనికులారా రారండి%ొ% అన్న శ్రీశ్రీ 'మరో ప్రపంచం' పిలుపు యువతకు అభ్యుదయ మార్గానికి దిశానిర్దేశం చేస్తూనే ఉంటుంది. అందువల్ల అటువంటి చచ్చు సలహాలు ఉద్యమకారుల స్ఫూర్తిని ఏమాత్రం ప్రభావితం చేయవు. ఇజ్రాయిల్ దుర్మార్గాలపై ఇటీవల అమెరికా గడ్డ మీద గర్జించిన యువ విజ్ఞాన వేత్త మేఘా ఎం వేమూరిని గుర్తు చేసుకోవడం అవసరం. 'మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజాలో విశ్వవిద్యాలయాలే లేకుండా పోయాయి' అంటూ తన భవిష్యత్‌ను సైతం పణంగా పెట్టి ప్రశ్నించిన ఆమె తీరు యువతకు స్ఫూర్తిదాయకం. పాలస్తీనాకు అనుకూలంగా మాట్లాడటమే నేరమన్నట్టు ప్రతిష్టాత్మక హార్వర్డ్ సహా పలు యూనివర్సిటీలకు నిధులను నిలిపివేస్తున్న, విద్యార్థులను విచక్షణా రహితంగా అరెస్టులు చేస్తూ, బేడీలు వేసి పంపిస్తున్న మితవాద ట్రంప్ పాలనలో భారత సంతతికి చెందిన మేఘా చూపినపాటి తెగువ చూపలేని మోడీ సర్కారు తీరు సిగ్గుచేటు. మనదేశంలో పెరుగుతున్న ఉన్మాదాన్ని అదిలోనే అడ్డుకోవడం ఎంత అత్యవసరమో ఇజ్రాయిల్ పరిణామాలు హెచ్చరిస్తున్నాయి. దురాక్రమణదారైన ఇజ్రాయిల్ పట్ల సందిగ్ధ, బుజ్జగింపు ధోరణిని ఇప్పటికైనా కేంద్రం విడనాడాలి. అమాయకుల ఊచకోతను, యుద్ధ నేరాలను ఖండించాలి. సైనిక, భద్రతా సహకారాన్ని నిలిపివేయాలి. శతాబ్దానికిపైగా పాలస్తీనాకు అండగా నిలిచిన మనదేశ చారిత్రక వైఖరిని కొనసాగించాలి. కేంద్రంపై ఒత్తిడిని పెంచేందుకు ఈ నెల 17న సంఘీభావ దినం పాటించాలన్న వామపక్షాల పిలుపునకు సమస్త ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు, పార్టీలు, శాంతికాముకులు మద్దతుగా నిలవాలి.

# రాణా గుట్టు విప్పేస్తాడా...

ముంబై, యదార్థవాది విలేఖరి, జూన్ 11: 2008 ముంబై దాడులతో సంబంధం ఉన్న ఈ కేసులో రాణా ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడుతున్నాడు. అతను ఇప్పుడు అమెరికాలో అదుపులో ఉన్నాడు. అతని నుంచి రాబోయే సమాచారం ఎన్నో రహస్యాలను వెలికితీసే అవకాశం ఉంది.తహవ్వుర్ రాణా, ఒక కీలక వ్యక్తిగా అంతర్జాతీయ ఉగ్రవాద కేసులలో తన పేరును నమోదు చేసుకున్న వ్యక్తి. 2008 ముంబై దాడులతోసంబంధం ఉన్న ఈ కేసులో రాణా ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడుతున్నాడు. అతను ఇప్పుడు అమెరికాలో అదుపులో ఉన్నాడు. అతని నుంచి రాబోయే సమాచారం ఎన్నో రహస్యాలను వెలికితీసే అవకాశం ఉంది.తహవ్వుర్‌హుస్సేన్ రాణా, ఒక కెనడియన్ వ్యాపారవేత్త, ముంబై దాడులకు సంబంధించిన ఆరోపణలలో ప్రధాన వ్యక్తిగా చర్చించబడుతున్నాడు. అతను డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో కలిసి లష్కర్?ఏ?తోయిబాకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొం టున్నాడు. రాణా తన ఇమ్మిగ్రేషన్ సంస్థ ద్వారా ఉగ్రవాద కార్యకలాపా లకు సహాయం అందించినట్లు అమెరికా అధికారులు భావిస్తున్నా రు.2008లో జరిగిన ముంబై ఉగ్రదాడులు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఈ దాడులలో రాణా ఒక ముఖ్యమైన మధ్యవర్తిగా పనిచేసినట్లు ఆధారాలు సూచిస్తున్నాయి. హెడ్లీతో కలిసి, రాణా దాడులకు సంబంధించిన ప్రణాళికలో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అతను హెడ్లీకి ఆర్థిక మరియు లాజిస్టిక్ సహాయం అందించినట్లు నివేదికలు తెలిపాయి.రాణా 2009లో అమెరికాలో అరెస్టయ్యాడు. అతనిపై ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన ఆరోపణలు నమోదయ్యాయి. అతని విచారణ ప్రక్రియలో అనేక మలుపులు తిరిగాయి. రాణా విచారణలో సహకరిస్తే, అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌ల గురించి కీలక సమాచారం బయటకు రావచ్చు. లష్కర్?ఏ?తోయిబా, ఇతర ఉగ్రవాద సంస్థలతో అతని సంబంధాలు, మరియు వారి ఆర్థిక వనరుల గురించి సమాచారం అందించే అవకాశం ఉంది. . అయితే, రాణా సహకరిస్తాడా లేదా అనేది ఇంకా అనిశ్చితంగా ఉంది.తహవ్వుర్ రాణా కేసు అంతర్జాతీయ ఉగ్రవాద యుద్ధంలో ఒక కీలక అధ్యాయం. అతను బయటపెట్టగల సమాచారం ఉగ్రవాద నెట్‌వర్క్‌లను ఛేదించడంలో సహాయపడవచ్చు. రాణా కేసు పురోగతిని ప్రపంచవ్యాప్తంగా భద్రతా నిపుణులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఈ కేసు భవిష్యత్తులో ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.

# దండా చేస్తూ దొరికిన ఎమ్మెల్యే

వరంగల్, యదార్థవాది విలేఖరి, జూన్ 11: నేటి కాలంలో ఏ విషయమైనా సరే వెంటనే బయటికి వస్తోంది. ముఖ్యంగా ప్రజాప్రతినిధులకు సంబంధించిన ప్రతి విషయం క్షణంలోనే బయటికి తెలుస్తోంది.. అలాంటి విషయమే ఇది కూడా. కాకపోతే ఇప్పుడు అధికారానికి దూరంగా ఉన్న భారత రాష్ట్ర సమితి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా హ్యాండిల్ లో ఈ వీడియో కనిపిస్తోంది.. ఇంతకీ ఆ వీడియోలో ఉన్న వ్యక్తి ఎవరు? ఆయన చేసిన వ్యవహారం ఏంటి?అధికారానికి దూరం కావడం.. పార్లమెంటు ఎన్నికల్లో సున్నాకు పరిమితం కావడంతో భారత రాష్ట్ర సమితి.. మళ్లీ తెలంగాణలో అధికారం కోసం ప్రయత్నాలు చేస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా సోషల్ మీడియాలో మరింత బలోపేతం అవ్వడానికి విపరీతంగా కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే ట్విట్టర్లో రకరకాల హ్యాండిల్స్ ను ఏర్పాటు చేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన చిన్న లోపాన్ని సైతం భూతద్దంలో పెట్టి చూపిస్తోంది. అంతేకాదు 10 సంవత్సరాల కెసిఆర్ పరిపాలన కాలంలో తెలంగాణ ఇలా ఉండేదా అంటూ సెంటిమెంట్ రగిలించే ప్రయత్నం చేస్తోంది. ఇక ఇదే సమయంలో అధికార కాంగ్రెస్ పార్టీ కూడా గట్టిగానే బదులిస్తోంది. మొత్తంగా అటు కాంగ్రెస్.. ఇటు బీఆర్ఎస్ మధ్య యుద్ధం జోరుగానే సాగుతోంది..ఇక తాజాగా భారత రాష్ట్ర సమితికి అనుకూలంగా పనిచేసే ఒక సోషల్ మీడియా హ్యాండిల్ లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఒక ఎమ్మెల్యే వీడియో పోస్ట్ అయింది.. ఆ వీడియోలో ఏం ప్రస్తావించారంటే.." కెమెరాకు చిక్కిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల వసూళ్ల దందా.. లిక్కర్ సిండికేట్ నిర్వాహకుల నుంచి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మామూళ్ల వసూలు.. వైన్స్ యజమానులతో ఎమ్మెల్యే డబ్బులు డిమాండ్ చేస్తున్న మందుల సామెల్. ఎన్నికల్లో కోట్లు ఖర్చుపెట్టాను. రికవరీ కావాల్సిందే. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో? లేదో? తెలియదు. రోజుకు లక్ష ఖర్చు వస్తుంది. డీజిల్ కు కూడా డబ్బులు లేవు. ప్రభుత్వం ఇచ్చే జీతం కొసరు అవుతలేదు. మీరు ఇచ్చే మామూలు నాకు టీ ఖర్చులకు కూడా సరిపోవు. నా మాట వినని వాని సంగతి చూస్తా" అంటూ సామెల్ ఆ వీడియోలో వ్యాఖ్యానించారని ఆ ట్విట్టర్ హ్యాండిల్ లో ప్రస్తావించారు..ఇక ఈ వీడియో పోస్ట్ చేసిన తర్వాత గులాబీ పార్టీ అనుకూల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తుండగా? కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తున్నారు.." మీరు అధికారంలో ఉన్నప్పుడు మాత్రం ఇలా చేయలేదా.. అడ్డగోలుగా దోచుకోలేదా.. అసలు ఇలాంటి వ్యవహారాలు మొదలైందే మీతోనే కదా.. మీ పరిపాలన కాలంలో వైన్ షాప్ నిర్వాహకులతో అడ్డగోలుగా వ్యవహరించలేదా.. ఇష్టానుసారంగా దండుకోలేదా.. లంచాలు వసూలు చేసి నరకం చూపించలేదా.. ఇవాళ మీరేదో శుద్ధ పూసలు అయినట్టు చెబుతున్నారు అంటూ" కాంగ్రెస్ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో పెను దుమారాన్ని రేపుతోంది? కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా అవినీతి చేస్తున్నారంటూ సోషల్ మీడియా నెటిజన్లు మండిపడుతున్నారు. మరికొందరైతే ఇలాంటి వాళ్లకు అధికారం ఇచ్చి తెలంగాణ ప్రజలు తప్పు చేశారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అయితే ఎన్నికల్లో పెట్టిన ఖర్చు రికవరీ చేసుకోకపోతే ఎలా అంటూ ఇంకొందరు పేర్కొంటున్నారు.. అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది?

# లోకేష్ కు త్వరలో ప్రమోషన్..

## హింట్ ఇచ్చిన చంద్రబాబు



విజయవాడ, యదార్థవాది విలేఖరి, జూన్ 11: నారా లోకేష్ కు ప్రమోషన్ ఖాయమా? పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారా? లేకుంటే ఏకంగా జాతీయ అధ్యక్ష పదవి ఇస్తారా? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో అదే చర్చ నడుస్తోంది. మహానాడు వేదికగా కీలక ప్రకటన ఉంటుందని పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. లోకేష్ కు ప్రమోషన్ కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు జిల్లాల నుంచి తీర్మానాలు చేసి పంపాయి. మహానాడు వేదికగా ప్రకటనే తరువాయి అన్నట్టు పరిస్థితి ఉండేది. అయితే మహానాడులో అటువంటి ప్రకటన రాలేదు. దీంతో పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశలో మునిగిపోయాయి. అయితే ఇప్పుడు లోకేష్ భవిష్యత్తుపై ఆయన తండ్రి, సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నర్మగర్భంగా మాట్లాడారు.చంద్రబాబు ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. పార్టీలో ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నిస్తారు. పార్టీలో ఎటువంటి వ్యతిరేకత రాకుండా చూసుకుంటారు. లోకేష్ విషయంలో కూడా చంద్రబాబు ఆలోచన అదే. లోకేష్ విషయంలో పార్టీ శ్రేణుల నుంచి అభ్యంతరాలు ఉండేవి. ఆయన నాయకత్వం పై అప నమ్మకం ఎక్కువగా ఉండేది. కానీ వాటన్నింటినీ అధిగమించి తనను తాను ప్రూవ్ చేసుకున్నారు నారా లోకేష్. అయితే ఆ పరిస్థితిని అనుకూలంగా మార్చింది మాత్రం చంద్రబాబు. తండ్రి నుంచి సహనం, మంచి లక్షణాలను అలవరచుకున్నారు నారా లోకేష్. మరోవైపు పార్టీ శ్రేణుల అభిమానాన్ని కూడా చూరగొంటున్నారు. పార్టీలో పదవితో సంబంధం లేకుండా.. టిడిపిని ఒంటి చేత్తో నడిపిస్తున్నారు నారా లోకేష్.మహానాడుల లోకేష్ కు పార్టీ బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్ పార్టీ శ్రేణుల నుంచి విపరీతంగా వినిపించింది. ఇప్పుడు కాకుంటే ఎప్పుడు అని ఎక్కువమంది సీనియర్లు కూడా తమ అభిప్రాయాన్ని బయటపెట్టారు. పార్టీలో విస్తృత చర్చ జరగాలని.. అందరి ఆమోదంతోనే లోకేష్ కు పార్టీ బాధ్యతలు అప్పగించాలన్నది చంద్రబాబు అభిప్రాయం. అందుకే మహానాడు వేదికగా ఆ ప్రకటనకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. కుటుంబం నుంచి కూడా ఎటువంటి అభ్యంతరాలు లేవు. లోకేష్ కు పోటీ కూడా లేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా లోకేష్ టీం తయారవుతోంది. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన యువ నేతలు లోకేష్ చుట్టూ ఇప్పుడు ఉన్నారు. అందుకే పార్టీ పగ్గాలు ముందుగా అప్పగించాలన్న డిమాండ్ వచ్చింది. అయితే పార్టీ శ్రేణులతో పాటు ప్రజల్లో బలమైన చర్చ నడిచింది. ఈ విషయంలో చంద్రబాబు వ్యూహం వర్కౌట్ అయినట్లు తెలుస్తోంది.

ఓ ఇంటర్వ్యూలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. లోకేష్ కు ముఖ్యమంత్రి పదవి అని ప్రశ్న రాగా చంద్రబాబు తనదైన రీతిలో స్పందించారు. అందుకు చాలా సమయం ఉందని మాట్లాడారు. నాయకుడిగా తన ముద్ర చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కష్టపడి పని చేస్తే తప్పకుండా అనుకున్నది సాధించగలరని కూడా అభిప్రాయపడ్డారు. పార్టీలో లోకేష్ పాత్రను గుర్తు చేసేలా చంద్రబాబు వ్యాఖ్యానాలు సాగాయి. ఈ విషయంలో నేరుగా స్పష్టత ఇవ్వకపోయినా.. కష్టపడి పని చేయడం ద్వారా భవిష్యత్తులో లోకేష్ అందరి ఆమోదంతో నాయకత్వ బాధ్యతలు తీసుకుంటాడని మాత్రం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆ దిశగా సంకేతాలు ఇచ్చారు.

## మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలి

కమాన్ పూర్, యదార్థవాది విలేఖరి, జూన్ 11: ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు. బుధవారంరామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య అధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం, గర్రెపల్లి గ్రామం లోని గోదాం హమాలీ వర్కర్స్ కి షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, పాల్గొన్నారు.





## ఆందోళనలో తల్లిదండ్రులు

**నిజామాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్ 11:** జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి. ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజుల వసూల్లు, పుస్తకాల కొనుగోళు పూర్తయ్యాయి. డ్రెస్సులు, షూస్ వంటి కొనుగోళ్లు కూడా ముందే కానిచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపే తల్లిదండ్రులు ఇప్పటికే పిల్లలకు బడ్జెట్ కేటాయించుకోవాల్సి వచ్చింది. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకోవడం కూడా పూర్తయ్యింది. జిల్లాలోని ప్రైవేట్ స్కూళు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లానుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉ న్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్లు ఉపాధి పనులకు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీ ఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

**రామగుండం, యదార్థవాది విలేఖరి, జూన్ 11:** స్థానిక ప్రశాంత్ నగర్ హనుమాన్ దేవాలయంలోతెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, ధూప దీప నైవేద్య అర్చకులకు అర్చక వెల్ఫేర్ బోర్డు ద్వారా రావాల్సిన ఫలాలను అందించడం కొరకు ఒక బ్రోచర్ విడుదల చేయడం ఎంతో సంతో షం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రివర్యుల కుండా సురేఖ, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,శైలజ రామన్, ధూప దీప నైవేద్య అర్చకులకు మేలు చేసే విధంగా వారు తీసుకున్న నిర్ణయాలకు ఆనంద పడుతూ వారికి క్షీరాభిషేకం చేయడం జరిగింది రాష్ట్రంలోని 6500 మంది అర్చకులు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బాగుండాలని వారి గోత్రనామాలతో అర్చనలు అభిషేకాలు చేయడం జరుగుతోంది రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వము బావుండాలని అర్చక లోకం కోరుకుంటుంది ఈ కార్యక్రమంలో తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు. నిట్టూరి సతీష్ శర్మ, ఉపాధ్యక్షులు కాందూరి దామోదరచార్యులు, జిల్లా ఉపాధ్యక్షులు వేటూరి శ్రావణ్ కుమార్, అచార్యులు జిల్లా ముఖ్య నాయకులు రుద్రపట్ల సత్యనారా యణ శర్మ,వివిధ మండలాల అధ్యక్షులు అర్చకులు పాల్గొన్నారు.

## శిశుగృహ నుండి శిశువు దత్తత



**కరీంనగర్, యదార్థవాది విలేఖరి, జూన్ 11:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 11 నెలల ఆడ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా తమిళనాడుకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా పరిషత్ కార్యాలయ భవనంలో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, రాజేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## అంగన్వాడి బడిబాట చిన్నారుల జీవితానికి పూలబాట








**తాండూర్, యదార్థవాది విలేఖరి, జూన్ 11:** తాండూర్ మండలంలోని పరిధిలో ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప మరియు సూపర్వైజర్ల ఆదేశాలనుసారం చంద్రపల్లి లో టీచర్ శారద,కాసిపేట ఎస్సీ కాలనీ లో టీచర్ సాలిగామ విజయలక్ష్మి,శ్రీ ఇంక్లైన్ టీచర్ సువర్ణ,తిరుమలేశ్వరి, మాధారం సెంటర్ శ్రీ టీచర్ మీన లు అంగన్వాడి సెంటర్లల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో అహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు. అలాగే ఈరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చిన చిన్నారులకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో చంద్రపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ,శ్రీ ఇంక్లైన్ ప్రధానోపా ధ్యాయుడు విద్యాసాగర్,ఏఎన్ మ్ లు స్రవంతి,పారిజాతం,చంద్రపల్లి పాఠశాల చైర్మన్ పెండ్యాల చంద్రకళ,పిల్లల తల్లిదండ్రులు,పాఠశాలల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధికి పాటు పాడుతాను



**జమ్మికుంట, యదార్థవాది విలేఖరి, జూన్ 11:** గత ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం శిథిలం కావడంతో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం పెద్దలు శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ ని ఏర్పాటు చేసుకొని శిథిలమైన శివాలయాన్ని తొలగించి పునః ప్రారంభించడానికి ముందుకు వచ్చి దాతల సహాయంతో అభివృద్ధి చేయడంలో భాగంగా మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్,(ప్రభు) జమ్మికుంట లోని తమ నివాసంలో బుధవారం రూ : 10,116 చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మతాల కలయికనే నా భారతదేశం అంటూ అన్ని కుల,మతాలను గౌరవిస్తూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని తమ గ్రామంలో శివాలయం పునః నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ నిర్మాణం పూర్తయ్యే వరకు భాగస్వామ్యం అవుతానని దేవాలయ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు.మడిపల్లి స్వగ్రామంలో జన్మించిన అంబాల ప్రభాకర్ తమ గ్రామ అభివృద్ధి కి ఎంత చేసిన తక్కువనేనని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతూ మడిపల్లి గ్రామం రుణం తీర్చుకుంటున్నానని అన్నారు.అదే మడిపల్లి గ్రామంలోనీ ప్రజలు, నాయకులు, ఉద్యోగ ఉపాధ్యాయులే, కాకుండా జమ్మికుంట పట్టణంలోని అధికారులు , వ్యాపారులు, రాజకీయ నాయకులు దేవాలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులను అభినందించారు. అదే విధంగా జమ్మికుంట (కొత్తపల్లి)చెందిన మెకానిక్ రాంపల్లి మధు, దేవాలయాల అభివృద్ధికి రూ: 10,116 విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు.

## పాఠశాల పారిశుధ్య సహాయకులకు శిక్షణ తరగతులు

**కోరుట్ల, యదార్థవాది విలేఖరి, జూన్ 11:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మండల స్థాయి ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,ప్రధానోపాధ్యాయులకు, తోపాటు పాఠశాల పారిశుధ్య సహాయకులకు (స్కావేంజర్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గంగుల నరేశం హాజరై మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిసరాలు, బాల ,బాలికల మూత్రశాలలు,తరగతి గదులు,చెట్లు పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు.అనంతరం అల్లమయ్య గుట్ట ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్. అనిల్ మాట్లాడుతూ వర్ష కాలం దృష్ట వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కాబట్టి నీటి నిల్వలు పాఠశాల అవరణలో ఉండకుండా చూడాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మార్గం రాజేంద్రప్రసాద్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.ఆనందరావు,ఎ.శ్రీనివాస్,నల్ల భూమయ్య,సీహెచ్. కృష్ణ మోహన్ రావు,అర్.పి.శ్రావణ్ ,సిఆర్పీలు పి.గంగాధర్, జ్యోతి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

**విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాసులు ఇవ్వాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి డిమాండ్**



**కరీంనగర్, యదార్థవాది విలేఖరి, జూన్ 11:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, బుధవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా రీజినల్ మేనేజర్ (ఆర్ ఎం) బి. రాజు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్ మచ్చ రమేష్ లు మాట్లాడు తూ. తెలంగాణ రాష్ట్రంలోని 10లక్షలకు పైగా పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెను భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ .400 ఉన్న బస్ పాస్ చార్జీని రూ.600 కు పెంచుతూ 3నెలల ప్యాకేజీని రూ.1200 నుంచి రూ.1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపారని, ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్లను ఇవ్వకుండా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్ పాస్ చార్జీలను పెంచడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీల పెంచినమంటే అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్లను కూడా పెంచాలని, ఆర్టీసీలో విద్యార్థు లందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన 20 శాతం బస్సు చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కేషబోయిన రాము యాదవ్, నగర నాయకులు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి పోరాటంతోనే తెలంగాణ ఏర్పాటు



**ములుగు, యదార్థవాది విలేఖరి, జూన్ 11:** కేసీఆర్ ఒక్కడితో తెలంగాణ రాలేదని, తామంతా పోరాడితేనే సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ అన్నారు. మేమందరం పార్లమెంటులో కొట్లాడితే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో మరో 25 ఏళ్ల పాటు కాంగ్రెస్‌ను నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తోందని అన్నారు. ములుగు జిల్లాలో జరిగిన ఇందిరమ్మ మహిళ పట్టాల పంపిణీ కార్యక్రమం సభ రాజకీయ వ్యాఖ్యలతో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, ఎంపీ బలరాం నాయక్, ఇతర నాయకులు పాల్గొన్నారు. అయితే, ఈ సభలో ఎంపీ బలరాం నాయక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గిరిజన యూనివర్సిటీకి ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు వస్తున్నాయి. మొత్తం 800 కోట్ల నిధులు తీసుకువస్తున్నాం అని అన్నారు. మారుమూల గ్రామాలకు బ్రిడ్జిలు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అలాగే ఆయన హరితహారం పథకంపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. హరితహారం పేరుతో హరీష్ రావు 35 వేల కోట్ల రూపాయలు తినేశారు. నేను దీనిని నిరూపించగలను, హరీష్ రావు సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. పైసలు తిన్నందువల్లే కేసుల్లో తిరుగుతున్నారు అంటూ విమర్శలు గుప్పించారు. అకాగే తెలంగాణ ఏర్పాటుపై కూడా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. అందరం కలసి కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. ఇదేదో కెసిఆర్ కొట్లాడితేనే రాలేదన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని నా పరిధిలో ఉన్న రెండు మండలాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సీతక్కదే అని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు ప్రస్తుతం మార్కెట్ ధర రూ.60 ఉన్న సన్నబియ్యం ఉచితంగా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ సామాజిక సంకల్పానికి నిదర్శనమని అన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో నూతన తరగతి గదుల భవనం ప్రారంభోత్సవం

**కోరుట్ల, యదార్థవాది విలేఖరి, జూన్ 11:** పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదుల భవనం ప్రారంభోత్సవం విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా జరిగింది.ముందుగా ఉదయం పాఠశాలలో గాయత్రి యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి హజరై మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలతో పాటు దేశభక్తి మిళితం చేసి విద్యాబోధన జరుగుతుందని ఇలాంటి శిశు మందిరం పాఠశాల లను ఎక్కడ ఉన్నా సమాజంలో అందరూ ఆదరించాలని, వాటి అభివృద్ధిలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు.ఆనంతరం ప్రముఖ వ్యాపారవేత్త ఆదర్శ ఆటో మోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బూరుగు సత్యనారాయణ గౌడ్, మాట్లాడుతూ తను కూడా గతంలో కోరుట్ల శిశు మందిరం పాఠశాలలో చదివానని,పూర్వ విద్యార్థి గా తనవంతుగా సామాజిక బాధ్యతగా తను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి గాను భవన నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించినట్లు ఆయన తెలిపారు.ఆనంతరం శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సంఘటనా కార్యదర్శి పతాకమూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ శిశు మందిరం పాఠశాల దిన దినాభివృద్ధి చెందడంలో పూర్వ విద్యార్థుల తోపాటు సమాజంలో ఎంతో మంది కృషి ఉందని వీటిని మరింత అభివృద్ధి చేయాలని, పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని చెప్పారు.ఈ సంధర్భంగా పాఠశాల నూతన భవన నిర్మాణం కొసం ప్రముఖ వ్యాపారవేత్తలు కొత్త సురేష్,వనతడుపుల రవికుమార్,బండారు రాజేశ్వర్,రేగుంట రాజేంద్ర ప్రసాద్,ఇందూరి సత్యం లు నాలుగు లక్షల యాభై వేలు రూపాయలు విరాళంగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు వేముల ప్రభాకర్, ప్రముఖ న్యాయవాది బొడ్ల శ్రీనివాస్ , పూర్వ ప్రధానాచార్యులు బండారి కమలాకర్, పాఠశాల ప్రబంధ కారిణి, సమితి సభ్యులు డాక్టర్ వేముల రవికిరణ్, వడ్లకొండ రాజ గంగాధర్, చెట్పల్లి శంకర్, వనపర్తి చంద్ర మోహన్,ఎలిమిల్ల మనోజ్ కుమార్, అందె శివ ప్రసాద్,నీలి శ్రీనివాస్ ,ముదిగొండ రాజేశం, బీమనాతి రాజ గంగారాం, పిస్క రమేష్, కొండ బత్తిని అమర్ నాథ్, కొత్త సందీప్, తాటికొండ విశాల్, పుర ప్రముఖులు,పూర్వ ఆచార్యులు, విద్యార్థులు, ప్రధానాచార్యులు గోపు వెంకటేష్,ఆచార్య బృందం తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట, యదార్థవాది విలేఖరి, జూన్ 11: పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీటిని అందించుట జరుగుతుందని అట్టి నీటిని అవసరాల మేరకు పట్టుకొని నీరు వృధా గా పోకుండా నల్లాలకు మూతలు బిగించాలని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం అయన మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళిక లో భాగంగా 10 వ రోజు పట్టణంలోని 10 వ వార్డు కుప్పిరెడ్డి గూడెం నందు సమావేశము నిర్వహించారు సమావేశంలో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని వర్షా కాలం దృష్ట్యా ప్రజలు తమ పరిసరాలలో మరియు ఇండ్లలో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగాఉంచుకొని తమ ఇండ్ల లోని చెత్తను క్లోరినేషన్ టెస్టింగ్ చేశారు. నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయంసహాయక సంఘముగా ఏర్పాటు చేసుకొనుటకు ప్రతిపాదనలు తీసుకున్నారు, చిరు వ్యాపారులను గుర్తించి వారిని స్ట్రీట్ వెండర్ గ్రూప్ గా తయారు చేసుకొన వలసిందిగా ప్రోత్సహాయించి దీని వల్ల జరిగే లాభాలను , ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ.సత్యారావు , సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, వార్డ్ అధికారి పి .నరేష్ , సయ్యద్ సమ్మి, టీఎంసీ శ్వేత, గుండు నాగరాజు, జవాన్ రఫీ మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య , నీటి సరఫరా సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫార్మ్స్ సిద్దం



సూర్యాపేట, యదార్థవాది విలేఖరి, జూన్ 11: తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యను అభ్యసించు విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాంసు కుట్టే బాధ్యతను మహిళా పొదుపు సంఘాల వారికి అప్ప చెప్పి స్కూల్ యూనిఫార్మ్స్ కుట్టించుట జరిగింది అని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. పట్టణం పరిధిలోని 43 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన 3633 జతల యూనిఫాంసును స్కూలు ప్రారంభానికి ముందే కుట్టి పాఠశాలల ప్రధానోపాధ్యాలకు బుధవారం రోజున పంపిణి చేయుట జరిగిందని చెప్పారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ సత్యారావు ఎస్ఎస్ఆర్ ప్రసాద్, యండి.గౌసుద్దీన్, మెప్మా టీఎంసీ శ్వేత, మెప్మా సిబ్బంది, స్కూల్ హెడ్ మాస్టర్లు, యూనిఫార్మ్స్ కుట్టినటువంటి మహిళా పొదుపు సంఘాల సభ్యులు ఎం చిట్టెమ్మ వారి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భూకబ్జాతో.. పర్యావరణానికి నష్టం





నిజామాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్ 11: నందిపేట్ మండల కేంద్రంలోని పలుగుట్ట వద్ద సర్వే నెం. 629, 630 లో ప్రభుత్వ భూమిని జోహార్ బాబు అనే వ్యక్తి అక్రమంగా అక్రమించినట్లు గ్రామ అభివృద్ధి కమిటీ నభ్యులు ఆరోపించారు. చింరాజుపల్లి శివారులో ఉన్న భూమిని నందిపేట శివారుగా చూపిస్తూ సుమారు 16 ఎకరాలు కబ్జా చేశారని తెలిపారు. అదే విధంగా కాజా మరియు ఆంధ్రనగర్ మాజీ సర్పంచ్ రామకృష్ణ గత రెండు సంవత్సరాలుగా రాత్రి వేళల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేస్తూ పల్లిగుట్ట పుణ్యక్షేత్రం పర్యావరణాన్ని ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ ఘటనలపై చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎమ్మార్వోను సస్పెండ్ చేయాలంటూ గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



నిజామాబాద్, యదార్థవాది విలేఖరి, జూన్ 11: ఇందల్‌వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సిర్నాపల్లి గ్రామంలో పాత కక్షలతో మాజీద్ ఖాన్ కుటుంబంపై తాళ్ల నవీన్ మనోజ్ అశోక్ నిఖిల్ రంజిత్ రమేష్ లు ముప్పెట దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్టు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన కమిషనర్ ఇటువంటి చర్యలకు పాల్పడే ఎవరినైనా ఉపేక్షించం నిఘా వ్యవస్థ కట్టుదిట్టంగా అమలులో ఉంది అని అన్నారు ఉద్రిక్తతలకు అవకాశం లేకుండా పోలీసులు నిరంతరం కృషి చేస్తుండగా ప్రజల సహకారం కీలకమని తెలిపారు. ఏవైనా అనుమానాస్పద సమాచారం ఉంటే డయల్ 100 లేదా 87126-59777, 08462-226090 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## స్ఫూర్తి పురస్కారం అందుకున్న సయ్యద్ జావిద్

కమాన్ పూర్, యదార్థవాది విలేఖరి, జూన్ 11: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంఅడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ జావిద్ పాషాకు రవీంద్రభారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి అధ్వర్యంలో స్ఫూర్తి పురస్కారం ప్రదానం చేశారు. ఇతడు ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాసులు మోటివేషన్ క్లాసులు ఎన్జీవోస్ లో అనాధ పిల్లలకు కౌన్సిలింగ్ క్లాసులు అనాధ పిల్లల హక్కులకై పోరాటం చేయడం అనేక సామాజిక కార్యక్రమాలు చేయడం ద్వారా ఈ పురస్కారం ప్రదానం చేశారు .. ఇట్టి కార్యక్రమంలో వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపకులు మధు ధర్మారెడ్డి అధ్వర్యంలో ఈ అవార్డును అందజేశారు .ఈ కార్యక్రమంలోఏనుగుల నరసింహారెడ్డి కట్కూరి శంకర్ కే చంద్రశేఖర్ రెడ్డి దేవి నర్సయ్య సాన రామకృష్ణారెడ్డి, మ్యాజిక్ రాజా జబ్బర్ ఖాన్ నల్లవెల్లి శంకర్, తదితరులు పురస్కారాన్ని ప్రధానం చేశారు..

## ప్రమాదకరమే..! తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు విజ్ఞప్తి



అమరావతి, యదార్థవాది విలేఖరి, జూన్ 11: ప్రజల మనోభావాలను, రెచ్చగొట్టే విధంగా ఎవరు మాట్లాడినా తప్పే. ముఖ్యంగా మహిళలపై అనుచితంగా వ్యాఖ్యానించడం సమాజంలో బాధ్యతాయుతమైన జర్నలిస్టులకు గానీ, రాజకీయ నాయకులకు గానీ శ్రేయస్కరం కాదు. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో రాజకీయ మీడియా ముసుగులో చేసే వికృత పోకడలతో జర్నలిస్టులపై, మీడియా వ్యవస్థపై ప్రజల్లో చులకన భావం ఏర్పడుతుంది. ఒక ప్రాంతంపై అందులోనూ రాజధాని అమరావతి ప్రాంతంపై కక్ష కట్టినట్లు 'వ్యభిచారుల రాజధాని ' అనడం దుర్మార్గం. అటువంటి వారిని సమర్థించే వారు కూడా నేరస్తులుగా పరిగణింపబడతారు. స్వార్థ రాజకీయ నాయకుల గొంతుకలై ఏ స్థాయి జర్నలిస్టులైన తమ విచక్షణ ను మరవద్దు. తాము కూడా అదే ప్రాంతంలో ఉన్నామని మరువడం గమనార్హం. ఎవరు అధికారంలో ఉంటే వాళ్ళు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల సర్వ సాధారణమైపోయింది. ప్రతీకార రాజకీయాలు చేయడంలో ఆయా పార్టీల నాయకులు ఒకరికి మించి ఒకరు తయారయ్యారు. ఆయా పార్టీలకు సంబంధించి అనుకూలంగా ఉండే మీడియా అందులో పనిచేసేటువంటి జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకోవడం వారిపై కేసులు పెట్టడం సోషల్ మీడియా వేదికగా దూషించటం ఇటీవల పరిపాటిగా మారింది. ఈ విష సంస్కృతి ప్రజాస్వామ్య దేశంలో ఏమాత్రం సహేతుకం కాదు. అమరావతి మన రాష్ట్ర రాజధానిగా ఉంది. అమరావతి అనే పదంలో అమ్మ ఉంది. అమరావతి అంటే అందరిదీ. కేవలం భూములిచ్చిన రైతులదే కాదు. రాష్ట్ర ప్రజలందరి మనోభావాలు, భావోద్వేగాలు ముడిపడిఉంటాయి. ఇటువంటి సున్నిత అంశంపై మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గరపెట్టుకుని మాట్లాడాలి. స్వార్థ ప్రయోజనాలకోసం, ఎవరి మెప్పో పొందాలనే ఆరాటంలో నోరుపారేసుకుంటే ప్రస్తుత పరిణామాలే ఎదురవుతాయి. రాజకీయ నాయకులు తమ రాజకీయ మనుగడ కోసం ఏదైనా మాట్లాడతారు. వ్యక్తిగత దూషణలకు పాల్పడితే విమర్శలపాలవుతారు. ఊసలు కూడా లెక్కబెట్టే అవకాశం ఉంటుంది. అన్నిటికి వారు సిద్ధమైపోతారు. ఇటీవల సానుభూతి ఓట్లు కూడా గెలుపోటములను శాసిస్తున్నాయి. కాబట్టి రాజకీయ నాయకులు ఆ దిశగా తమ రాజకీయ క్రీడాడ్తుంటారు. కానీ జర్నలిస్టులు విజ్ఞత కలిగిన వారు.. తప్పొప్పులను బేరీజు వేస్తూ సమాజానికి మంచిని అందించాలి. కానీ యాజమాన్యాలకు, రాజకీయ నాయకులకు ఒత్తాసు పలికితే జర్నలిజానికి అర్థం మారిపోతుంది. కారణాలు ఏవైనా అమరావతి రాజధాని అంశంపై మొదటి నుండి విమర్శలు చేస్తుంది వైసిపి. గత ఐదేళ్లు అలాగే జరిగిపోయింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజధాని అమరావతి మహిళల సుదీర్ఘ దీక్ష, నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు చరిత్రలో నిలిచిపోతాయి. వారు చేసిన పోరాటం వారిని తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఢిల్లీ వరకు పరిచయం చేసింది. ప్రజల్లో వారిపై సానుభూతి ఏర్పడింది. గత ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంలో అమరావతి మహిళలు క్రియాశీలక పాత్ర పోషించారనడంలో అతిశయోక్తి లేదు. కూటమి అధికారంలోకి వచ్చాకా అమరావతి రాజధాని ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. తమ హయంలో నిర్మాణాలు ఊపందుకుంటాయా లేక సెంటిమెంటు ను వాడుకుంటారా అనేది భవిష్యత్తు నిర్దేశిస్తుంది. ఎవరి వ్యూహాలు వారివి. ఎవరి రాజకీయ అవసరాలు వారివి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి ప్రాంతంలో సాక్షి ఛానెల్ లో జరుగుతున్న సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహిస్తున్న లైవ్ షోలో 'వ్యభిచార కేంద్రాలు ఎక్కువగా ఉన్నాయని అమరావతి దేవతల రాజధాని కాదు వ్యభిచారుల రాజధాని' అని మరో సీనియర్ జర్నలిస్టు కృష్ణరాజు మాట్లాడటం దుర్మార్గం..తీవ్రంగా ఖండించాల్సిన విషయం. ఐతే దాన్ని వెంటనే ఖండించకుండా ఫలానా ఆంగ్ల పత్రికల్లో కూడా వచ్చిందని కొమ్మినేని కొనసాగించటం ఖచ్చితంగా కుట్ర గానే భావిస్తారు రాష్ట్ర మహిళలు. సహజంగా అమరావతి పేటెంట్ హక్కుగా భావిస్తున్న టీడీపీ సహజంగానే సాక్షి

ఈ క్రమంలో కొమ్మినేని శ్రీనివాసరావు ను తుళ్ళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. రిమాండ్ కు తరలించారు. కానీ ఇంకా కృష్ణరాజు ను మాత్రం ఇంకా అదుపులోకి తీసుకోలేకపోయింది. నీచపు వ్యాఖ్యలు చేసిన కృష్ణరాజు వ్యవహారం కాకుండా కొమ్మినేని, వైఎస్ జగన్, భారతి, సాక్షి మీడియా లపై వరుస విమర్శలు, దాడులు చేయడం ఖచ్చితంగా రాజకీయ కుట్ర అని అర్థమవుతుంది. ఇరువైపుల రాజకీయ నేపధ్యం ఉండడంతో సహజంగా జర్నలిస్టు సంఘాలు ఎక్కడా నోరుమెదపడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. గతంలోనూ ఈనాడు, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, టీవీ 5, మహా న్యూస్, ఇంకా పలువురు మీడియా ప్రతినిధులపై అక్రమ కేసులు బనాయించి, కోవిడ్ సమయంలోనూ కోర్టులకు తిప్పిన అంశాలు జర్నలిస్టులు మర్చిపోలేదు. అప్పుడు లేవని జర్నలిస్టుల నోరు ఇప్పుడూ లేవడం లేదు. ఈ రాజకీయ క్రీడాటలో సమిధ అవుతున్నారు జర్నలిస్టులు. మీడియా సంస్థలపై దాడులు సరైన విధానం కాదు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదులు గా ఉండే జర్నలిస్టులపై, ఆయా మీడియా సంస్థలపై దాడులు చేయుడమంటే ఖచ్చితంగా ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే. రాజకీయ ముసుగు కప్పుకున్న మీడియా.. మీడియా ముసుగులో రాజకీయ నాయకులు.. ఈ రెండు విభిన్న ధ్రువాలు.. ఎవరి పని వారు చేస్తే సమాజానికి మేలు జరుగుతుంది. కానీ ఈ రెండు కలిసి నడిస్తే ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు కచ్చితంగా నష్టం కలుగుతుంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ పోకడ ఎక్కువైందని విమర్శలు గత దశాబ్దకాలంగా వినిపిస్తుండడం దురదృష్టకరం. ఏదైనా పెరుగుట విరుగుట కొరకే అన్నట్లు ఈ ధోరణి పెరిగితే విజ్ఞులైన జర్నలిస్టు లు స్వతంత్రంగా పనిచేయడం నేర్చుకోవాలి. ఎవరి ప్రోద్బలంలేని, స్వార్థం లేని, పాలకులను ప్రశ్నించే జర్నలిజం సమాజానికి కావాలి. సామాజిక బాధ్యతతో ఉన్నది ఉన్నట్లు వార్తలు అందిస్తూ, నైతిక విలువలు పాటించే నిఖార్సైన జర్నలిస్టులు ప్రజలచే ప్రశంసించబడతారు. నాటి, నేటి పాలకుల రాజకీయ క్రీడలో జర్నలిస్టులు సమిధలు కావొద్దు అని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు.

## విద్యతో శారీరక, మానసిక అభివృద్ధి

సూర్యాపేట, యదార్థవాది విలేఖరి, జూన్ 11: అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య అందించడంతో చిన్నారుల్లో శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి పెరుగుతుందని డిడబ్ల్యూఓ కె నర్సింహా రావు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక పాఠశాలకు ముందు పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించాలన్నారు. కేంద్రాల్లో విద్యార్థులకు యూనిఫామ్స్, ఫ్రీస్కూల్ బుక్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ముందుగా విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ సుబ్బలక్ష్మి, సూపర్వైజర్ వీరమ్మ, ఏఎన్ఎమ్ పద్మజ, అంగన్వాడీ టీచర్లు రమణ, సుజాత, సలోమి, ఆశా కార్యకర్తలు అర్చన, వెంకటమ్మ, సునీత, స్వర్ణలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోషణ తో కూడిన విద్యను అందించడమే లక్ష్యం




జగిత్యాల, యదార్థవాది విలేఖరి, జూన్ 11: జగిత్యాల జిల్లా "మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో అమ్మ మాట %-% అంగన్ వాడి బాట కార్యక్రమన్ని ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామములో నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషణతో కూడిన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని మరియు ఈ అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి అరు సంవత్సరాల పిల్లల యొక్క నమోదులు పెంచడం మరియు పిల్లల యొక్క ప్రీస్కూల్ హాజరును పెంచడవే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రైవేట్ బడులకు ధీటుగా పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొందించి ఆటపాటలతో కూడుకున్న విద్యను పిల్లలకు అందజేసి పిల్లల్లో సృజనాత్మకను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు మరియు అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫాములు మరియు ఆట వస్తువులు,ఫర్నిచరు,మ్యాట్లు , ప్రియదర్శిని పుస్తకాలు పిల్లల కోనం అందజేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలతో పాటు మౌలిక సదుపాయాలు - త్రాగు నీరు,మరుగుదొడ్లు,విద్యుత్ కూడా అందిచాడనికి ప్రభుత్వం ప్రత్యక శ్రద్ధ చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విధంగా పిల్లలకు అమ్మ ఒడి తరువాత ,అంగన్ వాడి బడి తర్వాతి ఒడి గా ఉంటుందని అన్నారు. ఇలాంటి మెరుగైన సేవలను అంగన్వాడీ కేంద్రం ద్వారా అందజేయడం జరుగుతుందని అందుకని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమకు దగ్గరగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి అంగడి వాడి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అందరిని కోరారు చివరగా అంగన్ వాడి కేంద్రములో ఏర్పరిచిన బడి గంటను జిల్లా కలెక్టర్ గారు ప్రారంభించి గంట కొట్టారు .ఈ కార్యక్రమంలో జగిత్యాల %=ణూ% మధు సుధన్ గారు , జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ గారు ,మరియు సిడిపిఓ వాణిశ్రీ, సూపర్వైజర్లు పవిత్ర, లత మరియు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.








అమ్మ ఏం చేస్తుంది.. అని ఎవరైనా అడిగితే 'అమ్మ వంట పని చేస్తుంది. బట్టలు ఉతుకుతుంది.. ఇంటి పని చేస్తుంది..' అని చాలామంది చెబుతారు. అయితే, అమ్మ ఏం సాధించింది.. అంటే మాత్రం చాలామంది నుండి సమాధానం రాదు. కానీ అమ్మ సాధించలేనిది ఏదీ లేదు. అమ్మ పిల్లల ఆలనాపాలనా చూసుకోగలదు. ఇంటిని నడపగలదు. కుటుంబానికి అండగా నిలబడగలదు. కాస్తంత ప్రోత్సాహమిస్తే ఎన్నో అద్భుతాలను కూడా సృష్టించగలదు. అలాంటి అమ్మే తెలంగాణకి చెందిన 43 ఏళ్ల క్వీనీ విక్టోరియా. టైలరింగ్ వృత్తి చేసుకునే సాధారణ గృహిణి విక్టోరియా. ఒకప్పుడు ఆమె పరిచయం ఇంతవరకే. కానీ ఇప్పుడు.. విక్టోరియా దేశవిదేశాల్లో స్విమ్మింగ్ పోటీల్లో అనితర ప్రతిభ చూపుతున్నారు. పతకాలెన్నింటినో సాధిస్తున్నారు. ఆశ్చర్యకకర విషయమేమంటే ఆమె తన 38 ఏళ్ల నుండే ఈత పోటీల్లో పాల్గొనడం మొదలుపెట్టారు. 'నేర్చుకోవడానికి వయసు అడ్డంకి కాద'నే ఆమె పాల్గొన్న ప్రతి పోటీ తన పేరు మీద ఓ రికార్డుని సృష్టిస్తోంది. ఈ ఏడాది జనవరిలో నేషనల్ స్విమ్మర్ అయిన తన 22 ఏళ్ల కొడుకు స్టీఫెన్‌తో కలిసి ముంబయి సముద్ర గర్భంలో మాండ్వా నుండి గేట్ వే ఆఫ్ ఇండియా వరకు, గోవా జలాల్లో 'సే టు నో డ్రగ్స్, 'సేవ్ అవర్ ఇండియన్ ఓషన్స్' పేరుతో 18 కి.మీ ఈదారు. ఈ ఘనత సాధించిన తొలి తల్లీ–కొడుకుగా ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్నారు. ఈ ఘనత అంత తేలికగా రాలేదు. ఆర్థికంగా భారమైన ఈ విన్యాసాల్లో పాల్గొనడం అంత ఆషామాషీ కాదు. అయినా విక్టోరియా సాధించారు. 'నేను సాధించాలి అనుకున్నాను.. సాధించాను' అంటూ గుండెలనిండా నింపుకున్న ఆత్మవిశ్వాసం ఆమెది. బుధవారం నాడు విజయవాడ కృష్ణా నది బర్మ్ పార్కులో 'వరల్డ్ రికార్డ్ ఫ్లోటింగ్ యోగా' కార్యక్రమంలో ఆమె పాల్గొంటున్నారు. మహబూబ్ నగర్ అమంగల్‌లో నివసించే విక్టోరియా ఈత సాధన చేసేందుకే హైద్రాబాద్ కాచీగూడకి షిఫ్ట్ అయ్యారు. ఈత పట్ల ఆమెకి చిన్నప్పుడే ఇష్టం ఏర్పడింది. 'నా చిన్నప్పుడు మా అమ్మమ్మ తాతయ్య మహబూబ్ నగర్ ఆత్మకూర్‌లో వుండేవారు. తాతయ్య పొలంలో ఓ వ్యవసాయ బావి ఉండేది. నాకు 9 ఏళ్లప్పుడు తాతయ్య అందులో ఈత నేర్పించారు. ఆడపిల్లలు, మగపిల్లలకు సమానంగా ఈత, సైకిల్ నేర్చుకోవాలని ఆయన ఎప్పుడూ చెప్పేవారు. అలా తాతయ్య ప్రోత్సాహంతో బావిలో ఈత నేర్చుకున్నాను' అని విక్టోరియా తన బాల్య స్మృతులను నెమరువేసుకున్నారు. చదువులో కూడా చురుగ్గా ఉండే ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల ఇంటర్మీడియట్ వరకే చదువు ఆపేసి వివాహం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణ మధ్యతరగతి కుటుంబం: ఓ సాధారణ ప్రైవేటు కంపెనీలో పనిచేసే భర్తకి ఆర్థికంగా అండగా ఉండేందుకు మిషన్ కుట్టేవారు విక్టోరియా. ప్రైవేటుగా విద్యనీ కొనసాగించారు. ఇద్దరు పిల్లల తల్లిగా, కుటుంబానికి వెన్నుదన్నుగా ఉండే ఆమె ఎప్పుడూ పిల్లల కెరియర్ కోసం తపించేవారు. అలా పిల్లల కోసం స్విమ్మింగ్ పూల్‌కి వెళ్లిన ఆమె, అనుకోకుండా అక్కడ జరిగిన ఓ పోటీలో పాల్గొన్నారు. అందులో మొదటి బహుమతి పొందారు. ఆ రోజు నుండి ఇప్పటివరకు పిల్లలతో పాటు తనూ ఈదుతున్నారు. పోటీల్లో పాల్గొని బహుమతులు సొంతం చేసుకుంటున్నారు. ఓ సాధారణ మధ్య తరగతి గృహిణి సాధించిన ఈ విజయం అంత సులువుగా రాలేదు. తన ప్రయాణం గురించి ఆమె ఏం చెప్పారంటే.. 'ఆసక్తి ఉన్న పిల్లలకు ఈత పోటీలు నిర్వహిస్తామని పిల్లల స్కూలు వాళ్లు ప్రకటించారు. అప్పుడు మేం బెంగళూరులో ఉండేవాళ్లం. పిల్లలకు ఈత నేర్పించాలని తెలంగాణకి వచ్చాను. తాత గారి ఇంటికి వెళ్లి అక్కడి బావిలో నేనే స్వయంగా ఈత నేర్పించాను. అలా సెలవుల్లో ఈత నేర్చుకున్న పిల్లలకు అది బాగా నచ్చింది. నిరంతర సాధన చేస్తామని చెప్పారు. అప్పటి నుండి స్విమ్మింగ్ పూల్‌కి పంపించాం. పిల్లలను తీసుకుని వెళ్తున్న నేను, కాస్తంత ఉత్సాహంగా ఉంటుందని వాళ్లతో పాటు నేను కూడా సాధన చేసేదాన్ని. ఒకసారి ఈత పోటీల కోసం పిల్లలను తీసుకెళ్లాను. అక్కడ పెద్ద వాళ్లు కూడా స్విమ్మింగ్ డ్రెస్‌లో ఉన్నారు. ఆ రోజు జరిగిన పోటీల్లో పాల్గొనమని నా భర్త కూడా నన్ను ఎంతో ప్రోత్సహించారు. అప్పటికప్పుడు ఇంటికెళ్లి డ్రెస్ తీసుకొచ్చారు. ఆ పోటీల్లో నాకే ప్రథమ బహుమతి వచ్చింది. అప్పటికి నేను ఏ కోచ్ దగ్గర శిక్షణ తీసుకోవడం లేదు. తాతయ్య నేర్పించిన ఈతే నన్ను పాల్గొనేలా చేసింది. అలా నా ఈత ప్రయాణం మొదలైంది' అని ఆమె తన కెరియర్ తొలినాళ్లని గుర్తుచేసుకున్నారు. కోచ్‌ల ప్రోత్సాహం..: 2018 నుండి ఈతలో ప్రతిభ చూపిస్తున్న విక్టోరియా తనకు మెళకువలు నేర్పిన కోచ్‌లను ఎప్పుడూ గుర్తుచేసుకుంటారు. తెలంగాణకి చెందిన దినేష్, సంతోష్ చారి, విజయవాడకి చెందిన రాధిక గురించి తరచూ తన ఇంటర్వ్యూల్లో ప్రస్తావిస్తారు. ముఖ్యంగా తనకి ఓపెన్ వాటర్ స్విమ్మింగ్‌లో తర్ఫీదు ఇచ్చిన రాధిక గారి గురించి, అందుకు అవకాశం ఇచ్చిన మంగళగిరి ఉండవల్లి 'ఆక్వా డెవిల్స్' గురించి చాలాసార్లు చెప్పారు. ఫండ్స్ లేవు..: ఇన్ని ఘనతలు సాధించిన విక్టోరియా నిధుల కొరతతో తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. 'ఫండ్స్ లేక గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుకి నమోదు చేసుకోలేద'ని చెప్పారు. స్విమ్మింగ్ కాస్ట్యూమ్స్ చాలా ఖరీదుతో కూడుకున్నవి. కాళ్లకి ధరించే క్యాప్స్ రూ.లక్షల్లో ధర పలుకుతాయి. వాటితో ఈదితేనే జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే సత్తా వస్తుంది. అందుకే విక్టోరియా తనకు ఆర్థికంగా ఎవరూ సాయం చేయకపోయినా ఒకానొక సందర్భంలో బంగారం తాకట్టు పెట్టిమరీ వాటిని కొని సాధన చేశారు. విజయాల జాబితా: విక్టోరియా ఈత ప్రయాణం బావులు, కాలువలు, నదులు, సముద్రాలు దాటి మహాసముద్రాల వరకు చేరింది. గతేడాది జూన్‌లో ఇంగ్లాండ్ నుండి ఫ్రాన్స్ వరకు ఇంగ్లీష్ కెనాల్ ఈదారు. 8 మంది సభ్యులు గల బృందంతో 12–14 డిగ్రీల అత్యల్ప టెంపరేచర్ గల ఈ అంతర్జాతీయ జలాల్లో ఏకబిగిన 71 కి.మీ ఈదారు. ఈ ఛాలెంజ్‌ని అధిగమించేందుకు ఆ బృందానికి 60 గంటల 50 నిమిషాలు పట్టింది. గడ్డ కట్టే నీరు, అధిక ఆటుపోట్లు, అలసటతో పోరాడుతూనే విక్టోరియా ఈ విజయం సాధించారు. 'సముద్రగర్భంలో ఉండే జలచరాలు తనని తాకినా ఎక్కడా భయపడకుండా తన ప్రయాణాన్ని కొనసాగించాన'ని ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇంకా 'నేను ఈ సవాల్‌ని స్వీకరించే సమయానికి నా వయసు 43 ఏళ్లు. ఈ వయసులో కూడా మహిళలు విజయాలు సాధించవచ్చు' అని నిరూపించాల నుకున్నాను. నిరూపించాను' అంటున్న విక్టోరియా 2019లో టర్కీ మాస్టర్స్ ఇంటర్నేషనల్ ఇన్విటేషనల్ మీట్‌లో, 2023లో కైరో వరల్డ్ అండర్ వాటర్ ఫిన్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్, అదే ఏడాది సెర్బియా ఓపెన్ వాటర్ పోటీల్లో పాల్గొన్నారు. అండర్ వాటర్ స్విమ్ చేసిన మొట్టమొదటి దక్షిణాది మహిళగా విక్టోరియా పేరు రికార్డులకెక్కింది. ప్రపంచ పోటీల్లో రెండు సార్లు వెండిపతకాలు సాధించి విదేశీ గడ్డపై దేశ పతాకాన్ని ఎగురవేశారు. సమాజసేవలోనూ..: గృహిణిగా, తల్లిగా, భార్యగా, ఫ్యాషన్ డిజైనర్ గా.. అన్ని బాధ్యతలను సమర్థవంతంగా పోషిస్తున్న విక్టోరియా సమాజ సేవలో కూడా ముందుంటున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలతో భాగమై తన వంతు సాయం చేస్తున్నారు.అక్కడ పిల్లలకు స్విమ్మింగ్ నేర్పించ డం విధిగా పెట్టుకున్నారు. ఈ ప్రయాణంలో కూతురు ఎలిజబెత్, కొడుకు స్టీఫెన్, భర్త అనిల్‌కుమార్ ఆమెకు ఎంతో మద్దతు ఇస్తున్నారు. కరోనా సమయంలో సైకిల్‌పై ప్రయాణించిరోగులకు,వాళ్ల బంధువుల కు ఆహారపొట్లాలు అందించారు. సంకల్పం బలంగా ఉంటే అనితర సాధ్యాలు కూడాసుసాధ్యాలు అవుతాయి అనడానికివిక్టోరియా నిదర్శనం.

# రాజీవ్ వికాసం.. మరింత ఆలస్యం




మెదక్, యదార్థవాది విలేఖరి, జూన్ 11: నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో పెట్టుబడిసాయం అందించే దిశగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. వ్యవసాయ రంగంతో పాటు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుతో యువత ఆర్థిక పురోగతి పొందేలా కార్యాచరణ చేసింది. అర్హులైన యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో లబ్దిదారులకు సాయం అందించాల్సి ఉండగా పలు ఆరోపణల నేపథ్యంలో కార్యక్రమం వాయిదా పడింది. జిల్లాలోని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోని ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో మొత్తంగా సుమారు 65వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లాలో 20వేలకు పైగా, సంగారెడ్డి జిల్లాలో 25వేల వరకు, సిద్దిపేట జిల్లాలో మరో 20వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. రాజీవ్ యువ వికాసంలో భాగంగా ఎస్టీ, ఎస్సీ బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా ఆయా సామాజిక వర్గాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం యూనిట్ల పంపిణీని వాయిదా వేయడంతో ఆయా కేటగిరీలకు దరఖాస్తులు చేసు కున్న లబ్దిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. మొదటగా ప్రభుత్వం దరఖాస్తుదారులకు మండల పరిషత్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులైన వారికి యూనిట్ విలువ ప్రకారం అయిదు విడతల్లో అక్టోబర్ వరకు మంజూరు పత్రాలు ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది.దీనిలో భాగంగా మొదటి విడతలో కేటగిరీ–1లో రూ.50 వేలు, కేటగిరీ–2 లో రూ.1లక్ష వరకు ఎంపికైన లబ్దిదారులకు జూన్ 9 వరకు మంజూరు పత్రాలు పంపిణీ చేసి 15 లోపు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే నెలాఖరులోపు రాయితీ విడుదల చేసి గ్రౌండింగ్ పూర్తి చేయాలని తొలుత భావించారు. కానీ ఈ పంపిణీ ప్రక్రియ వాయిదా పడటంతో లబ్దిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. అయితే ఈ నెల 5న జరిగిన మంత్రివర్గ సమావేశంలో సైతం స్పష్టమైన సంకేతాలు ప్రభుత్వం ఇవ్వలేక పోయింది. ఈ విషయంపై సంబంధిత అధికారులను అడగగా ప్రభుత్వం నుంచి తదుపరి వచ్చే మార్గదర్శకాల మేరకు నడుచుకుంటామని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 1, 2 కేటగిరీల్లో వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో అర్హులైన వారిని గుర్తించి రాష్ట్ర ఆవిర్భావం రోజున లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించాలని అధికారులు భావించారు. కానీ పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావడం, అర్హుల ఎంపికలో పొరపాట్లు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో పరిశీలన తర్వాతే లబ్దిదారుల జాబితాను ప్రకటించాలన్న డిమాండ్లు వ్యక్తమయ్యాయి. మరింత లోతుగా విచారణ చేసి నిజమైన లబ్దిదారులకు మాత్రమే సాయం అందించాలన్న వినతులతో జూన్ 2న ప్రారంభం కావాల్సిన కార్యక్రమం వాయిదా పడింది. తిరిగి ఈ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుందో అనే విషయంపై స్పష్టత లేకపోవడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు.

# అక్షరాలు దిద్దించిన దానధర్మ చారిటబుల్ ట్రస్ట్

సిరివెళ్ల, శాసనసభ ప్రతినిధి, జూన్ 11: మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ వీరభద్ర చెన్నకేశవ శివాలయంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా బుధవారం నాడు నిర్వహించారు.వేద పండితులు అర్చకులు గ్రామ పెద్దలు స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రామీణ సిబ్బంది మహిళా పోలీసులు తదితరుల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి చిన్నారులు సుమారు 60 మంది హాజరయ్యారు.అభం శుభం తెలియని అక్షరాలు నేర్పించుకోవాలన్న సదుద్దేశంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తమ చిన్నారులను సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి తీసుకొని వచ్చి ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందూ ధర్మంతగ్గి నైతిక విలువలు అంతరించిపోతూ ఆధ్యాత్మికతను మరిచిపోతున్న నేటి సమాజంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మండల ధర్మ ప్రచారక్ అన్నెం నాగమల్లేశ్వర రెడ్డి నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.తమ చిన్నారులు విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రయోజకులు కావాలని దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని జీవితాంతం మంచి తెలివితేటలతో జ్ఞానోదయంతో ఉత్తమ పౌరులుగా వర్ధిల్లాలని అర్చకులు ప్రసాద శర్మ ఆశీర్వదించారు.సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో అన్నెం నాగమల్లేశ్వరరెడ్డి చిన్నారులకు పలకలు బలపాలు ఇతర విద్యా సామాగ్రి అందించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆంగ్ల మాద్యమంలో విద్యాబోధన జరూపుతూనప్పటికీ దేశ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో చదువుల తల్లి సరస్వతీ దేవికి విశేష పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిష్ గోపాల్, రామసుబ్బారెడ్డి, రమణ, సుబ్బరాయుడు స్వామి, అన్నెం సుధాకర్ రెడ్డి, అన్నెం నాగేశ్వర్ రెడ్డి, పూజారి ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ ఒడిలో యోగా సవ్వడి..

**వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు..**

**చిరుజల్లుల నడుమ యోగాతో తడిసి ముద్దయిన నదీ తీరం..**

**మెగా ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన యోగా ప్రియులు**

**జిల్లా కలెక్టర్ లక్ష్మీశపై వెల్లువెత్తిన ప్రశంసలు..**

**వినూత్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ఎన్‌టీఆర్ జిల్లా ముందుంటోందని అభినందనలు..**





ఎన్‌టీఆర్ జిల్లా, యదార్థవాది విలేఖరి, జూన్ 11: బుధవారం తొలి జాము నుంచి చిరుజల్లులు సవ్వడి చేస్తూ కృష్ణా తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద కృష్ణమ్మ తీరం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ నేతృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ -ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ–పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు.వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ లైఫ్ బోట్లు వంటి 201 వాటర్ క్రాఫ్టుల పై వెయ్యి మంది, నదీ తీర ప్రాంతంలో ఏర్పాటు చేసిన పచ్చని తివాచీలపై మరో వెయ్యి మంది యోగాసనాలు ఆచరించడంతో కృష్ణమ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది.యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్నంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు ప్రకటించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (%వీూ ఖవంష్త్రఱఅవఅఱ ాఱఅఝఱఅఫ్ష్త్ర%) (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ–పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంలకు సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా.రత్నప్రియదర్శిని, జిల్లా అధికారులు డా.ఎం.సుహాసిని, ఎ.శిల్ప, జి.జ్యోతి, డా. జె.సుమన్, పి.లావణ్య కుమారి, ఏఎన్‌వీ నాంచారరావు, ఎ.రాము, వి.పెద్దిబాబు, తహసీల్దార్లు ఇంతియాజ్ పాషా, రోహిణి దేవి, సుగుణ కుమారి, సూర్యారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు, శాసనసభ ప్రతినిధి, జూన్ 11: ఆస్పరిలో ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు రవి డిమాండ్ చేశారు బుధవారం వారి ఏర్పాటు చేసుకున్న ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఆస్పరిలో విజేత స్కూల్ నారాయణ ప్రైమ్ స్కూల్ నోబుల్ స్కూల్ విద్యోత స్కూల్ ముందస్తు అడ్మిషన్ చేస్తూ తల్లిదండ్రులు మాయమాటలు చెప్పి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని అటువంటి పాఠశాలలపై వెంటనే ప్రభుత్వాధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వారి పాఠశాలల యొక్క కరపత్రాలతో ప్రతి గ్రామంలో తిరుగుతూ ముందస్తు అడ్మిషన్ చేయడం సరి కాదన్నారు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని నాయకులు శ్రీకాంత్ నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

యదార్థవాది తెలుగు దినపత్రిక



# పల్లె దావఖానా ఆకస్మిక తనకి

**రెవెన్యూ సదస్సు జరుగుతున్న తీరును పరిశీలన.**
**24 షాప్ నెంబర్ చౌక దుకాణాన్ని పరిశీలన.**
**.జిల్లా కలెక్టర్ తేజస్నంద్ లాల్ పవర్.**



సూర్యాపేట, యదార్థవాది విలేఖరి, జూన్ 11: సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామంలో చౌక దుకాణం, అంగన్వాడి కేంద్రం, పల్లెదవా ఖానలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలోని రైతు వేదికలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని 24వ నెంబర్ చౌకధుఖాన్ని కలెక్టర్ పరిశీలించారు. సన్న బియ్యం పంపిణీ వివరాలను డీలర్ గొర్ల గన్నారెడ్డి అడిగి తెలుసుకున్నారు. షాపులో మొత్తం 735 రేషన్ కార్డులు ఉన్నాయని డీలర్ కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఉన్న 610 రేషన్ దుకాణాలకు 17,577 యం టి ఎస్ ల సన్న బియ్యం పంపిణీ కొరకు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కేసారం గ్రామంలోని రైతు వేదికలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ దరఖాస్తుల స్వీకరణ కేంద్రం కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టంలో భాగంగా గ్రామస్థాయిలో రెవెన్యూ సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సంస్థలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 20వ తేదీ వరకు కొనసాగే ఈ రెవెన్యూ సదస్సులలో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ భూభారతిలో అధికారులే రెవెన్యూ గ్రామాలకు వెళ్లి గ్రామ సభలు నిర్వహిస్తున్నారని ,సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో ఏ సమస్య వచ్చినా జిల్లా కలెక్టర్ వద్దకు వచ్చేవారిని ఈ కొత్త చట్టంలో తాసిల్దార్ వద్దనే ఎన్నో సమస్యలు పరిష్కరించే విధంగా చట్టం రూపొందించబడిందని కలెక్టర్ పేర్కొన్నారు. మీ సమస్యపై దరఖాస్తు ఇచ్చేటప్పుడు దాని సంబంధించిన పూర్తి వివరాలను కూడా సమర్పించాలని కలెక్టర్ కోరారు. దరఖాస్తు ఇచ్చిన తర్వాత జరురుగా రసీదును తీసుకొని వెళ్లాలని రైతులకు కలెక్టర్ సూచించారు. రైతు సమస్యలపై విచారణ కొరకు గ్రామాలకు వచ్చిన రెవెన్యూ అధికారులను రైతులు పూర్తిగా సహకరించాలని కలెక్టర్ కోరారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో ఉన్న భూమి యొక్క పూర్తి వివరాలు పుస్తకాలలో ఉండేటట్లుగా భూభారతి తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతు సదస్సుకు వచ్చిన ఉప్పుల లింగయ్య సమస్యను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు . రైతు వేధికకు పక్కనే ఉన్న కేసారం సెకండ్ కాలనీ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణుల సంఖ్య, బాలింతల సంఖ్య, పిల్లల వివరాలను అంగన్వాడి టీచర్ చింత సుధాదేవిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు వ్యాక్సినేషన్ వేస్తున్నారా లేదా అంగన్వాడి టీచర్ను అడిగారు, అంగన్వాడీ కేంద్రాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని మంచి అహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యను అందించాలన్నారు, అనంతరం పల్లె దవాఖాన ను కలెక్టర్ తేజస్ ఆకస్మికంగా సందర్శించారు. మందుల రిజిస్టర్ను, హాజరు పట్టికను కలెక్టర్ పరిశీలించారు. గర్భిణీల వివరాలు ఏయన్ని రిజిస్టర్లలలో నమోదు చేశారా లేదా పరిశీలించారు. సకాలంలో మందులు , గర్భిణీలకు ఐరన్ టాబ్లెట్స్ వారు తీసుకోవలసిన ఆహార విషయాలను ,గర్భిణీలకు వివరించాలన్నారు. పల్లె దవాఖానాలోని సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. వైద్యసిబ్బంది ప్రజలకు సేవే ధర్మంగా విధులు నిర్వహించాలన్నారు. అన్ని రకాల మందులు స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ అకస్మిక పర్యటనలు కలెక్టర్ వెంట ఆర్డిఓ వేణుమాధవ్, తాసిల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ శ్రీధర్, పల్లె దవాఖాన సూపర్వైజర్ విజయలక్ష్మి, ఐఎన్ఎం ఉపేంద్ర, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి



సిద్దిపేట, యదార్థవాది విలేఖరి, జూన్ 11: మహిళలు వ్యాపార మెలకువలు తెలుసుకొని పెద్ద వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మహిళలకు సూచించారు. బుధవారం శుభిక్షా అగ్రి ఫౌండేషన్ సహకారంతో వీ హబ్ వారు మహిళలకు వ్యాపార రంగాలలో మెలకువలపై సిద్దిపేట ఐటి టవర్ లో ఒక్క రోజుపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారత లో భాగంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వీ హబ్ రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. జిల్లాలో ప్రభుత్వం తరఫున బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలను ఆర్థికంగా ఎదిగేందుకు మహిళలకు అందిస్తున్నామని అన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా డిఆర్డిఓ, వీ హబ్ మరియు సుభిక్షా అగ్రి ఫౌండేషన్ వారి ద్వారా వియ్ రీచ్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి జిల్లాలో 50 మంది ఔత్సాహిక వ్యవసాయు మహిళలకు వ్యాపార రంగాల్లో మెలకువలను తెలియజేసేందుకు ఈరోజు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని నేర్చుకోవాలనే కోరిక, చేయాలనే జిజ్ఞాస ఉంటే అవరోధాలు కూడా అవకాశాలుగా మారుతాయని, ఈ సాంకేతిక ప్రపంచంలో ఇక్కడి నుంచి ఏ దేశంలోనైనా ఉత్పత్రాన్ని అమ్మే అవకాశం ఉన్నదని, ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా రాణించేందుకు అవసరమైన మెలకువలను తెలుసుకొని మీ మీ ప్రాంతానికి అనువైన వ్యాపారాలను వీ హబ్ వారి సలహా మేరకు ఏర్పాటుచేసి వ్యాపారులుగా రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. హుస్నాబాద్ దగ్గర సముద్రాల గ్రామంలో ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటుచేసి మహిళా సంఘాలచే ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా విస్తారాకుల ప్లేట్లు తయారీ యూనిట్ల ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

శిక్షణ కార్యక్రమానికి మహిళలను ఎంపిక చేసిన సుభిక్ష అగ్రి పౌండేషన్ వారికి మరియు శిక్షణ ఇస్తున్న వి హబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వీ హబ్ సీఈఓ సీత మాట్లాడుతూ హైదరాబాదులో మాత్రమే శిక్షణ ఇచ్చే వీ హబ్ హైదరాబాద్ వెలుపల కూడా స్థానికంగా మహిళలకు వ్యాపార మెలకులలో శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్, డిఆర్డిఓ శుభిక్షా ఫౌండేషన్ సహకారంతో మొదటిసారి సిద్దిపేటలో వియ్ రీచ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సిద్దిపేటలో ఈ కార్యక్రమం విజయవంతం అయితే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమ నిర్వహణ కొరకు తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం వారు 1 లక్ష 27,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని శుభిక్షా అగ్రి ఫౌండేషన్ కు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, వి హాబ్ సీఈఓ సీత, సుభిక్షా అగ్రి పౌండేషన్ సహ వ్యవస్థాపకులు నరేందర్, మహిళ వ్యాపారవేత్తలు, వ్యాపారవేత్తలుగా శిక్షణ పొందనున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి పారుదల ప్రాజెక్టులు క్షేత్ర స్థాయిలో తనిఖీ



రాజన్న సిరిసిల్ల, యదార్థవాది విలేఖరి, జూన్ 11: జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు వివరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కేంద్ర అధికారులతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచాన్ యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. మన జిల్లాలో పీ.ఎం.కే.ఎస్.వై క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను రెండు రోజుల గ్రౌండ్ ఇన్స్పెక్షన్ పర్యటన నిమిత్తం విచ్చేసిన కేంద్ర అధికారులు సెంధిల్ రాజన్ జాయింట్ సెక్రెటరీ , టెక్నికల్ టీం లకుపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ పాత ప్రాజెక్టుల చివరి అయకట్టు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని, ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 85 శాతం ఆయకట్టు సృష్టించడం జరిగిందని అన్నారు. 333 కిలో మీటర్ల డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ నిర్మించాల్సి ఉండగా 280 కిలో మీటర్ల పనులు పూర్తి చేశామని అన్నారు. 2008 రేట్ల ప్రకారం కాంట్రాక్టు ఉన్నందున పనులు చేపట్టెందుకు గుత్తేదార్లు ఆసక్తి చూపడం లేదని అన్నారు. పెండింగ్ ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ పూర్తి చేసేందుకు, పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు తర్వాత జిల్లాలో రెండవ పంట కూడా వరి అధికంగా పండు తుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తున్నందున రైతుకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరిందని అన్నారు. డిసెంబర్ 2026 నాటికి ఈ ప్రాజెక్టు చివరి ఆయకట్టు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, భూ సేకరణ, పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్ పనులకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద ప్యాకేజీ 9 క్రింద మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి టన్నెల్ , లిఫ్ట్ ద్వారా మలక్ పేట్ రిజర్వాయర్ నింపుతామని, వీటి కాల్వల క్రింద ఎల్లారెడిపేట, మరో 2 మండలాల సాగు నీరు



అందుతుందని, ఇక్కడ పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ పనులకు కూడా కేంద్ర ప్రభుత్వం సహాకారం అందించాలని అన్నారు. సమావేశం పిదప జిల్లా కలెక్టర్, కేంద్ర అధికారుల బృందంతో కలిసి మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, నీటి పారుదల ప్రాజెక్టులు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. అనంతరం మిషన్ భగీరథ అధికారులతో జిల్లాలోని ముస్తాబాద్ మండలం కొండాపూర్, మోర్రాయిపల్లి గ్రామాలలో నీటి ట్యాంకులు, గ్రిడ్ ద్వారా నీటిని సరఫరా చేసే విధానాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా విధానాన్ని క్లుప్తంగా వారికి వివరించారు. నీటి సరఫరా వివరాలు నమోదు చేసే రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, నీటి పారుదల శాఖ ఇంజనీర్ల , మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట.. అంగన్ వాడి బాట



సిరిసిల్ల, యదార్థవాది విలేఖరి, జూన్ 11: రాజన్నసిరిసిల్ల జిల్లా "మహిళా అబివృద్ది, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలోఅమ్మ మాట %-% అంగన్ వాడి బాట కార్యక్రమన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషణతో కూడిన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని ఈ అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క నమోదులు పెంచడం మరియు పిల్లల యొక్క ప్రీస్కూల్ హాజరును పెంచడమే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రైవేటుబడులకు ధీటుగాపూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొందించి ఆటపాటలతో కూడుకున్న విద్యను పిల్లలకు అందజేసి పిల్లల్లో సృజనాత్మకను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు మరియు అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫాములు ఆట వస్తువులు, ఫర్నిచరు,మ్యాట్లు , ప్రియదర్శిని పుస్తకాలు పిల్లల కోసం అందజేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలతో పాటు మౌలిక సదుపాయాలు - త్రాగు నీరు,మరుగుదొడ్లు,విద్యుత్ కూడా అందిచాడనికి ప్రభుత్వం ప్రత్యక శ్రద్ధ చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విధంగా పిల్లలకు అమ్మ ఒడి తరువాత ,అంగన్ వాడి బడి తర్వాతి ఒడి గా ఉంటుందని అన్నారు.ఇలాంటి మెరుగైన సేవలను అంగన్వాడీ కేంద్రం ద్వారా అందజేయడం జరుగుతుందని అందుకని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమకు దగ్గరగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి అంగడి వాడి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అందరిని కోరారు చివరగా అంగన్ వాడి కేంద్రములో ఏర్పరిచిన బడి గంటను కొట్టారు .ఈ కార్యక్రమంలో సిడిపివో సౌందర్య గారు,సూపర్ వైజర్లు అంగన్వాడీ టీచర్లు, అయాలు, తల్లిదండ్రులు పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# రైతులకు పెట్టుబడి భరోసా అందించాలి



ఆర్మూర్, యదార్థవాది విలేఖరి, జూన్ 11: నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం భారతీయ జనతా కిసాన్ మోర్చా నందిపేట్ మండల శాఖ ఆధ్వర్యంలో రైతాంగానికి వడ్ల బోనస్ రూ.500 చొప్పున ఇవ్వాలని అలాగే పెట్టుబడి భరోసా మిగిలిన మొత్తాన్ని వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేస్తూ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు నూతన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ %-%రాష్ట్ర ప్రభుత్వం గతంలో వడ్లకు బోనస్ ఇవ్వబోతున్నట్లు ప్రకటించి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అలాగే రైతుకు ఎకరానికి రూ.7,500 చొప్పున పెట్టుబడి భరోసా అందించాలని చెప్పినా గత రబ్బీ సీజన్లో కేవలం రూ.6,000 మాత్రమే ఇచ్చి అది కూడా కేవలం నాలుగు ఎకరాల వరకే పరిమితం చేసింది ఇది రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా సూచిస్తుంది అని విమర్శించారు. అంతేగాకుండా %-% ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వడ్ల బోనస్‌ను విడుదల చేయకపోతే మిగిలిన పెట్టుబడి భరోసాను రైతు ఖాతాల్లో జమ చేయకపోతే కిసాన్ మోర్చా తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతుంది రైతుల హక్కుల కోసం అవసరమైతే ప్రభుత్వ మెడలవంచి అయినా హామీలు నెరవేర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం అంటూ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సాయికుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పెయింటర్ రాజు, కస్తూరి గంగాధర్, గంగాధర్ గౌడ్, ప్రవీణ్, వీరేశం కృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వంత భూమిలో బోర్ వేస్తే బెదిరింపులు

ఆర్మూర్, యదార్థవాది విలేఖరి. జూన్ 11: నందిపేట్ మండలం జోర్పూర్ గ్రామ శివారులో ఓ వృద్ధ దంపతులు తమ భూమిలో బోర్ వేయించుకుంటున్న సమయంలో స్థానిక వ్యక్తి వచ్చి బెదిరించిన ఘటన చోటుచేసుకుంది. జోర్పూర్ గ్రామానికి చెందిన కనక గౌడ్ దంపతులకు సర్వే నంబర్లు 82/1, 90/అ/1, 58/అలో భూమి ఉంది బుధవారం బోర్ వేయిస్తున్న సమయంలో నందిపేటకు చెందిన హరీష్ అనే వ్యక్తి అక్కడకు వచ్చి భూమి తనదని పేర్కొంటూ బోర్ పనులను అడ్డగించాడు ఇంకా బోర్ వేస్తే చంపేస్తానంటూ తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డాడని, ఈ విషయమై బాధితులు నందిపేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భూమిని దొంగతనంగా కబ్జా చేసేందుకు హరీష్ (భాజపా) ప్రయత్నిస్తున్నాడని వృద్ధ దంపతులు మీడియాకు తెలియజేశారు. తమ వద్ద ఉన్న భూమిపై అక్రమంగా హక్కు కల్పించుకునేందుకు బెదిరింపులకు పాల్పడటం బాధాకరమని పేర్కొన్నారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



జగిత్యాల, యదార్థవాది విలేఖరి, జూన్ 11: ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ధర్మపురి కి విచ్చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని జిల్లా కలెక్టర్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి కలెక్టర్ పూల మొక్కను అందించి అభినందనలు తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యే అయిన లక్ష్మణ్ కుమార్ మంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేయడం ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ అధ్వర్యంలో మరింత ప్రగతి పథంలో పయనిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి అంశాలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై మంత్రితో జిల్లా కలెక్టర్ చర్చించారు.

# భూభారతి సదస్సులు పకడ్బందీగా నిర్వహణ



మెదక్, యదార్థవాది విలేఖరి, జూన్ 11: ఈ నెల మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న భూభారతి సదస్సులు రైతులకు అర్థం అయ్యే రీతిలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నర్సాపూర్ మండలం చిప్పలదుర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహణతీరును నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. భూభారతి చట్టం తీసుకొచ్చింది రైతుల కొరకేనని రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. నిన్నటి వరకు మెదక్ జిల్లాలో 187 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించగా 10,933 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది అన్నారు. దరఖాస్తులను పరిశీలిస్తూ తెలియనివి ఉంటే అధికారులను అడిగి తెలుసుకోవాలని పొరపాట్లు చేయరాదని, భూభారతిలో రైతుల ప్రతి ఒక్క సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.